# పల్లపోళ్ళు

— కౌవిలిపాటి విజయలక్ష్మి

'పల్లపోళ్ళు, అని ఫక్కున పళ్ళన్నీ కన్పించేలా నవ్వింది పార్వతి

'ఏం? ఎటకారంగా ఉందేటి' కనుల్నెర జేశాడు రాజయ్య.

"ఏటో అంతారుగాని పల్లపోళ్ళకన్నా మేమే నయం. ఫ్చ్-పాపము" అంది పార్వతి మళ్ళీ విషయం చెప్పకుండానే.

"పళ్ళిరగతన్నగల్ను, ఏటి మీరు పల్లపోళ్ళకన్న నయం. అత్తమానక పల్లపోళ్ళు పల్లపోళ్ళు అంతావు పల్లపోడికి మనువాట్టి!" అన్నాడు రాజయ్య కోపంగా.

"మొగుడు ముండ కెత్తె మందు మింగి సత్తారేమిటి?" వంగుని ఏదో పని చేస్తున్నదల్లా నిటారుగా నిల్చుని సూటిగా ప్రశ్నించింది.

ఓ.... అదా అని తేలిగ్గా నవ్వేసి "ఎవరు చచ్చేరే!" అన్నాడు. అది మామూలు విషయమే. మాలో చాలా మంది అలా చచ్చారు, చస్తున్నారు అన్నట్లు.

"మా ఆఫీసరు పెళ్ళాం" అంది పార్వతి.

'ఆ....' అని నిస్సహాయంగా కనులు పెద్దవిచేసి నిజమా అన్నట్టు పార్వతి వైపు చూశాడు. అతను రైల్వే కూలీ. నాలుగురోజుల క్రితం లైనుమీదికివెళ్ళి ఇప్పుడే.ఇవ్వాళే వచ్చాడు. పార్వతి ఆఫీసరుగారింట్లో పని చేస్తుంది. అతన్ని ఎవరితో చెప్పినా మా ఆఫీసరు గారంటుంది.

"మరేటనుకున్నావు!" అని ఇంకేమో చెప్పబోయే పార్వతిని పల్లకే, పల్లకే అని చేత్తో ఊరుకో అన్నట్లు సౌంజ్ఞతో సహా చెప్ప పోలీసోళ్ళు "ఏ మడిగినా, ఎవ రేమడిగినా నా కేమీ తెల్దని చెప్పు" అన్నాడు రాజయ్య అతి నెమ్మదిగా.

'అలాగె' అన్నట్లు తలూపింది పార్వతి.

"మళ్ళీ ఇద్దరూ అన్నం వడ్డించుకు తినేప్పుడు, అస్తమానమూ ఆళ్ళిద్దరి మధ్యా తగూలే. ఇంగ్లీషులో తిట్టుకునే ఓళ్ళు. అతను చెప్పులు అయ్య ఆమె మీదకి ఇసిరేసేవోడు" అంది పార్వతి.

"తడిక దగ్గరగా ఏసిరా!" అన్నాడు రాజయ్య.

ఆమె అలాగే వేసి వచ్చింది. చిన్న సాఫిట్లో దీపం బుడ్డి వెల్తురులో గోంగూర పప్పు, ఎండు చేపల కూరా సిల్వరి గిన్నెలో వడ్డించుకున్నారు.

"ఊ సెప్పు" అన్నాడు రాజయ్య నోటినిండా పప్పన్నం కూరుకుంటూ. వంట చెయ్యటం పార్వతికి రాజయ్యే నేర్పాడు. పార్వతి గిరిజన యువతి. రాజయ్య పెద్దకాపు పాడువా. సై. పులైను పాడయినప్పుడు అక్కడ పనిచేస్తూ కొన్నాళ్ళు మకాం పెట్టాడు రాజయ్య. అప్పుడు పరిచయమయింది పార్వతితో రాజయ్యకి. రాజయ్యకి భార్య చచ్చిపోయి ఆర్నెల్లయింది. ఇద్దరు పిల్లల తల్లయినా పచ్చగా, దుబ్బులా ఉండేపార్వతి అతన్ని ఆకర్షించింది. ఉంగరాల జుత్తులో ఉషారుగా ఉండే రాజయ్య ఆమెకి నచ్చాడు.

"నాతో వచ్చేత్తావా?" భయంభయంగా అడిగా డోరోజు రాజయ్య పార్వతిని. అప్పటికామెతో గడిపాడు నాలుగు రాత్రులు. అతని మీద మోజుతో అతని దగ్గరకామె చేరింది.

"వచ్చేస్తాను-పిల్లల్ని వదిలేస్తాను" అంది పార్వతి.

ఒడ్డూ, పొడుగూ, నల్లగా, బలంగా చింకిలాల్చి గోచీ, చంకలో దుడ్డుకర్ర. ఆమె మొగుడుగుర్తువచ్చి, "మీవోడు పల్లకుంతడా" అన్నాడు రాజయ్య.



"తప్పుకట్టెయ్" అంది పార్వతి.

"ఎంత?" అన్నాడు రాజయ్య తను దాచిన డబ్బు ఎంతో గుర్తుతెచ్చుకుంటూ.

"పెద్దలు సెబుతారు. మొదటోడికి రెండొందలు తప్పుకట్టాడు ఈ సన్నాసి."

"ఈడు రెండో ఓడా?"అని నవ్వి"నాను మూడోవోణ్ణి-ఆఖరోణ్ణి-గుర్తు ఎట్టుకో,మా పల్లపోళ్ళదగ్గర ఇలాటి నాటకాలు సాగవు. మరోడికేసి సూశావంటే అడ్డుగ నరికేత్తాను. తిన్నగున్నావంటె నా జీత మంత నీదె. నిన్ను పువ్వుల్లోయెట్టి పూజిత్తా" అన్నాడు రాజయ్య.

అలాగె అన్నట్లు తలూపింది పార్వతి.

"పిల్లల్ని తెచ్చేసుకో. కూలీ నాలీ సేసుకోవచ్చు. ఆడా? మగా?" గబగబా అడిగాడు రాజయ్య.

"ఏదయితే ఏటి? వద్దు" ముఖం చిట్లించింది పార్వతి.

"ఒగ్గుండగలవా?"అమాయకంగా అడిగాడు రాజయ్య.

"మాయమ్మనేను మూడు సంవత్సరాల పిల్లప్పుడు మరో మొగుడికి పోయింది. మా కలాటియ్య లేవు-అన్నీ పల్లపోళ్ళకే" అంది పార్వతి.

"పల్లపోళ్ళు,పల్లపోళ్ళు అని ఈసడించక. మా ఆడమనిషనయితే ఏటి సేత్తది తెల్సా? కడుపుని పుట్టిన బిడ్డకాడికొత్తె మొగుడు, గిగుడు జాన్తానయ్. ఆఖరికా బెమ్మదేవుడొచ్చి బిడ్డనొదిలి పొమ్మన్నా పోదు-సత్తాది కాని పిల్లల్ని ఒగ్గదు."

"అయితే నేనురాను ఎల్లు"బుంగమూతి పెట్టి పోజు కొట్టింది పార్వతి.

"నువ్వురాపోతే నానిక్కడే నీ పాదాల కాడ సత్తాను" అన్నాడు రాజయ్య ఆమె బుగ్గగిల్లుతూ.

కిసుక్కున నవ్వింది పార్వతి.

ఆ మర్నాడు తన ఇంటికి వెళ్ళలేదు. పార్వతి రాజయ్యతో ఉండిపోయింది. నాలుగురోజుల తర్వాత సన్నాసి పెద్దల్ని

తీసుకుని రాజయ్య గుడారం మీద దాడి చేశాడు.

తప్పు కడతానని ఒప్పుకున్నాడు రాజయ్య.తన వూచెళ్ళి దాచుకున్న డబ్బు. ముచ్చటపడి కొనుక్కున్న సెకండ్ హాండు వాచీ. నీలంరాయి ఉంగరం. ఇత్తడి బిందె. కంచు గిన్నె అమ్మి. ఏబయి రూపాయలు అప్పుచేసి సన్నాసికి నాలుగు వందలు తప్పుకట్టాడు రాజయ్య. కొత్తలో పార్వతి పిల్లలకోసం బెంగ పడుతుందనుకొన్నాడు .వాళ్ళదగ్గరకోసారి వెళ్ళి చూసి వస్తానంటుందనుకున్నాడు. కాని ఆమె ఆ భర్తతో గడిపిన జీవితం. ఆ పిల్లలూ. ఆ గతమంతా మరచి కొత్త జీవితం ఉత్సాహంగా మరో జన్మ ఎత్తినట్లు గడిపేస్తుంటే- ఆశ్చర్యం. కొంచెం అసహ్యం కూడా అన్పించక పోలేదతనికి. ఆర్నెల్లు గడిచాక అడిగాడు ఓ సారి. "పిల్లల్ని సూసి వత్తావేటి? చక్కాడాలుకొని పట్టుకెళ్ళి ఓ పాలి చూసిరా!" అని.

ఆమె తల అడ్డంగా ఊపింది. మరి అతనా ఊసు ఎత్తలేదు. పార్వతి రాజయ్యతో వచ్చి నాలుగు సంవత్సరాలు దాటింది. ఎందువల్లనో ఆమెకు కాన్పు రాలేదు. ప్రతి శనివారం వెంకట రమణ మూర్తి గుడికి వెళ్తారు.

"ఓ నలుసుని ప్రసాదించు స్వామీ! అపరాధమే చేశాను చమించు తండ్రీ" అని మొక్కుకుంటాడు రాజయ్య.

అయినా పిల్లలు కలగలేదింతవరకూ. ఆమె వెనకుండిన చిరాకు పడిపోతాడు. రాజయ్య మన అదుష్టమింతే డాక్టరికాడికెల్లు అంటాడు.

"ఎందుకు!" అంటుంది పార్వతి.

"చూపించుకో" అంటాడు రాజయ్య.

"నాకుసిగ్గేస్తంది" అంటుందిపార్వతి.

రోజులు గడచిపోతున్నాయి. తన ఊళ్ళో ఉన్న తల్లికి జీతం వచ్చిన రోజు పది రూపాయలు పంపిస్తాడు రాజయ్య అతనింటికి బంధువులెవరూ రారు.

"అతనీఊళ్ళో ఉద్యోగం సేసేదాన్నె ఉంచుకున్నాడంట. నువ్వుసూసే ఉంటావు ఆస్పత్రిల్లో పని చేస్తూంటాది- కళ్ళు జోడెట్టుకుని, గొడుగేసుకుని. తెల్లసీర కట్టుకుని ఎర్రగా ఉంటాదట...." గుసగుసగా చెప్పి ఆగింది పార్వతి.

"ఊ...." అన్నాడు ఏదో ఆలోచిస్తూ రాజయ్య.

"అదికాక ఆళ్ళ సుట్టాలమ్మాయి ఒకావిడ ఉందంట."

ఈసారి చిన్నగా నవ్వాడు రాజయ్య.

"నవ్వుతావేటి? నిజవేనంట."

"అయితే అవుద్ది మొగోడు" తలెగరేశాడు రాజయ్య.

"అలాటప్పుడు మా వయితే ఏం చేత్తాం తెల్సా! ఒగ్గెస్తను. పెళ్ళవయినా వదిలేస్తది- మొగడయినా పబ్లిగ్గా దాన్ని ఇంటికి తెచ్చుకుంటాడు. ఎవరి కిష్టమయిన వాళ్ళతో వాళ్ళు బతుకుతారు. అంతేగాని మందు మింగి తాను, మందెట్టి పిల్లోణ్ణి సంపుకుంటారేటి? నేనేం చేశాను-ఆ మొగుడు ఇష్టం కాలేదు. నీతో లెగిసి ఒచ్చేసినాను.మనతో పిల్లలెందుకని సంపేశానా? ఒగ్గేశాను."

"మంచిదానివి" అని పార్వతి బుజం తట్టి నవ్వి "మీ ఆడోళ్ళ మనుసు ఏరు.మా ఆడోళ్ళ మనుసులు ఏరు. కాని అస్సలేటి జరిగింది సెబుదూ:" అన్నాడు రాజయ్య.

"ఆళ్ళు కమ్మ ఓరంట. తల్లి.తండ్రికి. ఒకతె కూతురంట. బోలెడు డబ్బంట. నాకు తెలియాదేటి? అమ్మగారు. నేనూ ఎంకటరమణమూర్తి గుడికి ఎల్లినప్పుడు అమ్మగారు ఎన్ని వస్తువులు పెట్టుకునీది! మెడనిండ మెరిసిపోయేవి. ఆఫీసరుగారికి ఆళ్ళ అమ్మగారు లక్ష కట్నం ఇచ్చినారంట. పట్టుసీర్లుండేవి...." అని గుండెల మీద ఎడం చెయ్యి వేసుకుంది పార్వతి— అన్నం రెండవచేత్తో కలుపుకుంటూ.

"అస్సలిసయం సెప్పవు పట్టుసీర్లు నగలు. చెత్ అస్సలేటిజరిగిందో సెప్పే! నీ తోటివన్నా అమ్మగారన్నదా! అది సెప్పు."

"నా తోటి అన్లేదు గాని...."

రెండు నిమిషాలు నిశ్శబ్దం.

"ఎదవ గొడవ.... ఎవరితోటి ఏటన్నాది! అతగాడు సంపేశాడా.ఆవిడ సచ్చిపోయిందా! అదీ పాయింటు సెప్పు."

"ఎవరితోటీ కాదు. ఆళ్ళిద్దరూ దెబ్బలాడుకునీ అప్పుడు ఆవిడ అన్నాది—అదియిన్నాను.

"ఏటది?"

"సత్తాను, నాను బతకలేనూ అని."


"అతనేవన్నాడు?"

"ఏటంతాడు-సత్తె సావు ఆళ్ళని నేను ఒగ్గనుగాక ఒగ్గను అన్నాడు."

"ఇప్పుడేటి సేత్తన్నాడు."

"పిచ్చోళ్ళా తిరుగుతున్నాడు. ఆవిణ్ణి. కుర్రోణ్ణి ఆస్పత్రిలో ఏసినారంట. ఆవిడ. పిల్లోడు ఇద్దరూ బతకరనుకుంటున్నారు. అమ్మగారెంత చక్కనిది. పిల్లోడు ఎంత బావుండీ ఓడు. పల్లపోళ్ళకి బుర్రల్లేవు ఆలోసెన లేదు." చెప్పేసింది పార్వతి ఖచ్చితంగా.

"నోరు ముయ్యేసే. పల్లపోళ్ళు గదే మీకు తిండితినటం. బట్టకట్టడం నేర్పింది. మా ఓళ్ళు ఒకే మొగోణ్ణి నమ్ముకుంటారు. కనక అలాగే చేస్తారు. మీరు చొక్కాలు మార్చినట్లు మొగుళ్ళని మార్చిత్తారు.



సితికిన కుంశల్లా పిల్లల్ని ఒగ్గేత్తారు. మీరూ ఓ మనుసులేనేటి- జంతువుల్లాటోళ్ళు. మీ కన్నీ నేర్పుతున్నారు మా వల్లపోళ్ళు. సెయ్యే త్తిదణ్ణవెట్టక. వల్లపోళ్ళు. వల్లపోళ్ళు అంత ఎటకారం సేత్తవు" అన్నాడు రాజయ్య గబగబా, కాస్తకోపంగా.

"ఓ యబ్బ.... మీరు సెబితే కాని మాకు తెల్దు బతకటవు" అంది పార్వతి.

"అళ్ళింటి పని మానెయ్."

"పాపము అతనికి వంటెవరు సేసి పెడతారు-"

"ఒటేలు కెల్తాడుగాని నువ్వు పనిలో కెల్లక."

మౌనంగా వుండిపోయింది పార్వతి.

* * *

ఆఫీసరు ఆదినారాయణరావు అవరాధిలా తల వంచుకు కూర్చున్నాడు బంధువుల మధ్య. భార్య,కొడుకు ఇలా మందు మింగిచస్తారని అతడు కలనన్నా ఊహించ లేదు. ఈ హఠాత్ సంఘటన కతడు మొదట దిమ్మెరపోయి వెర్రి చూపులు చూశాడు. అతనికి మతి చలిస్తుందని భ్రమించారు కొందరు.

అయితేఅందరూ ఎదురుగాచాటుగా,విమర్శించే దిఅతని భార్యనే.తినలేకచచ్చింది రాజులాటి మొగుడూ, బంగారంలాటి కొడుకూ-నోటమట్టి కొట్టుకుపోయింది. తాను చస్తే చచ్చింది. పిల్లాడికి మందు పెట్టడానికి చేతులెలా వచ్చాయి. రకరకాలుగా అనుకోవటంతో అతనికి కొంత ఉపశాంతి కలిగినట్లుంది. ఒక్కొక్కప్పుడు వెకిలి నవ్వు నవ్వుతున్నాడు. చాలా మంది మగవాళ్ళలా తనూ తిరుగుతున్నాడు తన తప్పులేదు అని. తనలా తిరిగే వాళ్ళతో తనను పోల్చుకుని తనను తాను సమర్థించుకుంటున్నాడు.

బాధగా కుమిలి ఏడ్చే ఆమె ముఖం. తాను పశువులా విజృంభించి ఆమెను కొట్టి,అప్పుడు ఆమెభయంతో వణకట్నం-తాను, ఇంకెప్పుడూ నాతోవకు అడ్డం రాకు-ఎక్కడికి వెళ్ళావు: ఏమి చేశావు అని అడక్కు, అని పాతిక సంవత్సరాలు దాటిన ఆమెను పసిదాన్ని దండించినట్లు హింసిస్తూన్నప్పుడు, నేనెప్పుడో. ఈ ప్రపంచాన్ని దాటిపోతానులెండి. అప్పుడు మీ దారికెవరూ అడ్డంరారు.ఆమె దుఃఖస్వరంతో అనే మాటలు. పోతే తొందరగా పో.... అన్న తనమాటలు అన్నీ తెరలు తెరలుగా గుర్తు వచ్చినప్పుడు కనులలో నీలినీడలు. ముఖంలో విషాదచ్ఛాయలు, కాస్తంత పశ్చాత్తాపం కలుగుతాయి అతనికి.

ఆదినారాయణరావుకిపలుకుబడి ఉంది. భార్యతాలూకు నగలు అమ్మి డబ్బు విరివిగా ఖర్చు బెట్టి మచ్చ తుడుచుకుని మళ్ళీ మనిషిగా వచ్చాడు. మనుషులమధ్యకు నెల తిరిగే సరికి మళ్ళీ పెళ్ళికొడుకువి కమ్మని పెద్దలు వత్తిడి చేస్తున్నారు. అతను తన కింక పెళ్ళి వద్దనీ, చేసుకోననీ ఖచ్చితంగా చెప్పేస్తున్నాడు.

* * *

పార్వతి ఇప్పుడు మంచిమంచి చీరలు కడుతూంది.మనిషి—వళ్ళు చేసింది. అంతే కాదు నెల తప్పింది.

రాజయ్య భుజా లెగరేసి,మీసం దువ్వుకున్నాడు. లైను మీది నుంచి వచ్చేటప్పుడు పార్వతికి పకోడీలూ,కాజాలూ లాటివి తెస్తాడు నీకేటి తినాలనుందో సెప్పు తెత్తాను, కావాలంటె నా పానవయినా ఇస్తాను అంటాడు.

పార్వతి ముసిముసిగా నవ్వుకుంటుంది.

"సెయ్యలేవు ఆ ఆఫీసరింట్లో- పని మానియ్యే!" గారం చేస్తూ అంటాడు.

"ఊహూ ... సెయ్యకే పెద్దపనేటుంది! వంట సెయ్యబవే కద:" అంటుంది.

రాజయ్య ఆమెను ఏ అర్ధరాత్రో దగ్గరకు తీసుకోబోతాడు. "ఒగ్గు నాకు బాగోలేదు" అని అతని చెయ్యి విదలించి కొడుతుంది. ఈ మధ్య అతని స్పర్శే కిట్టడం లేదామెకు. వాసనేస్తున్నావంటుంది. గుడ్డలు మాసిపోయాయంటుంది, గెడ్డం బలిసిపోయింది ముద్దెట్టుకోక అంటుంది.

ఏమన్నా నెల తప్పిన మనిషి మరి.... అనుకుని ముసిముసిగా నవ్వుకుంటాడు రాజయ్య. "డాక్టరమ్మకాడి కోసారి తీసుకెల్తానురా...." అంటాడు.

"నా కెందుకు డాక్టరమ్మ" అంటుంది పార్వతి.

"నాను దగ్గర కొస్తే...."అదె.... అదె నసుగుతాడు రాజయ్య.

"బరువు మనిషిని కాదేటీ...."అని చిర చిరలాడుతుంది పార్వతి.

ఆమెకు నెలలునిండుతున్నాయని వంట తానే చేస్తున్నాడు రాజయ్య. ఇంటిపనులు కూడా తానే చేస్తున్నాడు. వాకిలి ఊడ్చడం కళ్లాపిజల్లడం గిన్నెలు కడగడం అన్నీ. "బట్టలు నువ్వు ఉతుక్కోక చాకలికేసీ నాను, డబ్బులిత్తాను అని"పార్వతినిబట్టలు ఉతుక్కోనివ్వడు.

ఆమె ఆఫీసరు గారింట్లో వంట పనులు మాత్రం చెయ్యటం మానటం లేదు. చెప్పిచెప్పి మొండి మనిషి. 'అతనంటే దీనికేటో జాలి, అని పట్టించుకోవటం మానేశాడు,పిల్లపుట్టాక అదేమానేస్తుందిలే' అని సరిపెట్టుకున్నాడు. అస్సలు అఫీసరు ఊసెత్తితే కయ్యిన జగడానికి లేస్తుంది పార్వతి. అతని పేరెత్తటం మానేశాడు రాజయ్య.

నెప్పులు వస్తూంటే పార్వతిని ఆస్పత్రిలో చేర్పించాడు రాజయ్య. కంగారు పడిపోయాడు— గాభరాపడిపోయాడు. పార్వతి అరుస్తూంటే తను ఏడ్చాడు. సుఖంగా పురుడయిపోనీ, తండ్రీ ఏడుకొండలవాడా నీ కొండకొత్తాం అని మొక్కుకున్నాడు. పుట్టిన పాప చేత రూపాయి డబ్బీలో ఏయిత్తానని ముడుపు కట్టాడు.

పార్వతి పండంటిమగపిల్లాణ్ణిప్రసవించింది. రాజయ్య తోటి కూలీలకి ఆ వార్త చెప్పి పిప్పరమెంట్లు పంచాడు. దొరగార్ని నాలుగురోజులు సెలవు అడిగాడు. పార్వతికి స్వయంగా పత్యం వండి పెట్టాడు.

ఆమె పాదాలకి ఆకుచెప్పులుకొన్నాడు. 'తడిలో తిరక్క నీల్లుముట్టక' అంటూపది



సత్యభామ విప్లవశంఖం

## ఏం చెప్పను....!

ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు
    నిట్టూర్పు గుండెలలో నిలచిన ఊపిరికి
భేదం తెలియక
అదే జీవితమన్న భ్రమలోని
ప్రతి రేయి పవలు నీ తోడిదే అయినా
అనుభవంలోకి రాని అనుభూతి తాలూకు ఛాయలు
మచ్చుకైనా అగుపడవని తెలిసీ
అందుకోవాలని ఈ తాపత్రయం
ఎందుకు నీకు అంటే ఏం చెప్పను?
కరుడు కట్టిన జీవితంతో
రేయంతా ప్రజ్వరిల్లుతూ
ప్రియ ప్రభాత దర్శనంతో
ఆసువులు బాసే దీపశిఖను నేనని తెలుసు;
గాలి తాకిడికే చెదరిపోయే
స్వప్న సౌరభం, జీవితం కాజాలదనీ తెలుసు!
అయినా కన్నీటి పొరల్లో గతాన్ని పదిలపరచి
జీవితంలో లేని ఆకర్షణను,ఆనందాన్ని వెదుక్కుంటూ
నన్ను నేను మభ్యపెట్టుకోవడం
కేవలం నీ సాంతన కోరేనని నీవనుకుంటే
ఏం చెప్పను?!
హృదయాన్ని మథించే వేదన
ఆశల ఆర్తనాగీతంలో అపస్వరమై
జీవితమంతా ప్రతిధ్వనిస్తుంటే
దాన్నే వింటూ నీ బ్రతుకు పండించుకో-అంటే
ఏం చెప్పను....?!?

—జి. ఉషాలావణ్య

హేను రోజులు సయంగా ఇంటిపనులు వంట తను చేశాడు.పొడవుగా,తెల్లగా ఉన్న కొడుకుని చూసి మురిసిపోయేవాడు.వెంక టేసు అని పేరు పెట్టాడు.

"పారువతీ! ఈడికీ అందం ఎలా ఒచ్చింది? నీ రూపు కాదు, నా రూపు కాదు, దేవుడింత అందవయిన కుర్రోణ్ణి మనలాటి నాదారోళ్ళకిచ్చినాడేటి! ఈడు పేద్ద ఆఫీసరయి పోతాడేవో", అని ఆశ్చర్యం వ్యక్తం చేసేవాడు రాజయ్య.

ముసిముసిగా నవ్వుకునేది పార్వతి.

"నెలన్నా పూర్తి అవనీ ఆఫీసరుగారింట్లో పనికి ఎల్దువుగాని." అన్న రాజయ్య మాట వినిపించుకోలేదు పార్వతి. రెండు వారాలు దాటగానే తల దువ్వుకుని, సిగలో పువ్వులు పెట్టుకుని ఆఫీసరు గారింటి కెళ్ళింది.

'మొండి ఘటవు' అనుకున్నాడు రాజయ్య.

* * *

ఆరు నెలలు గడిచాయి. పార్వతి కొడుకు కడుపుతో పాకుతున్నాడు. లైను మీది కెళ్ళిన రాజయ్య వారం తర్వాత ఇంటికి వచ్చాడు.

తనతోటి గ్యాంగు కూలీ గంగులు తల్లి చిన్నమ్మ, తడిక తలుపు తెరచి గుడిసెలో అడుగుపెడుతూంటే "రాజయ్య బాబూ!" అని పిలవటంతో విస్సుని వెను దిరిగి చూశాడు రాజయ్య.

పిల్లవాణ్ణి ఎత్తుకున్న చిన్నమ్మ అంటూంది: "ఎదవబుద్ది పోనిచ్చుకుంది కాదు. కుర్రోణ్ణి ఒగ్గేసి ఆ ఆఫీసరుతో నెగిసిపోయింది."

దిమ్మెరపోయాడు రాజయ్య. తన చెవులను తను నమ్మలేకపోతున్నాడు. ఏమిటి విన్నాడు తను, ఏమిటి చెబుతూంది చిన్నమ్మ.

"ఏటి? సిన్నమ్మా! పారువోతి ఎట్టా వుంది" అడిగాడు చిరాగ్గా.

"ఇంకెక్కడ పారువోతి? నంజి నెగిసి పోయింది." కనులు వత్తుకుంది చిన్నమ్మ.

నోరావలించాడు రాజయ్య. అతనికి పాదాల క్రింద భూమి తిరుగుతున్నట్లని పించింది. చతికిలబడి కూర్చున్నాడు. కుడి చేతి గుప్పిటితో జుట్టు పీక్కుంటున్నాడు.

"కులపోళ్ళ పిల్ల నిత్తావు పెళ్ళిచేసుకో అంటె ఇన్నావుగావు.దాని తెచ్చుకున్నావు. సుట్టాలకీ, బంధుగులకీ దూరవయ్యావు. వల్లకో ఏటి సేత్తావు! సిగ్గు, సచ్చిందనుకో" అని పార్వతిని తిట్టడం ప్రారంభించింది చిన్నమ్మ.

వెంకటేసు రాజమ్మ వైపు చేతులు చాపాడు.

వెంకటేసుని ఎత్తుకుని గుండెల కత్తు కున్నాడు రాజయ్య.

"దీని అమ్మ సిగదరగ ఎంత పని చేసింది!" అన్నాడు రెండు నిమిషాల తర్వాత రాజయ్య.

"ఎల్లి మళ్ళీ తెచ్చేసుకుంతావేటి! ఆ ఆఫీసరుకు ట్రాన్సరయి ఎలిపోతూ దీన్ని తీసుకుపోయాడంట" అంది చిన్నమ్మ.

"ప్చ్...." తుపుక్కున ఉమ్మాడు రాజయ్య.

వెంకటేసులో ఆ ఆఫీసరు పోలికలు అచ్చుగుద్దినట్లు కనిపించ సాగాయి రాజయ్యకి. అతని హృదయం భగ్గున మండింది.

'పేమ నమాజానికి అప్పగించెయ్యాలి. ఈ మంట నాను భరించలేను' అనుకున్న రాజయ్య, ఆ నిర్ణయానికి వచ్చాడు.

●